LVPEI
So that all may see
LV Prasad Eye Institute

పత్రికా ప్రకటన

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ మదనపల్లి కేంద్ర స్థాయి పెంపుదలకు మద్దతునిస్తున్న పారిఖ్ గ్రూప్**

*మదనపల్లిలోని ఎల్విపిఇఐ గ్రామీణ ద్వితీయశ్రేణి కేంద్రానికి వి సి పారిఖ్ ఐ సెంటర్ అని పేరుపెట్టబడింది*

*అన్నమయ్య జిల్లా ప్రజలకు  చేరువగా సమగ్ర కంటి సంరక్షణా సేవలు*

**అన్నమయ్య, మార్చి 11, 2023:** ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా మదనపల్లిలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) గ్రామీణ ద్వితీయశ్రేణి కేంద్రం స్థాయి పెంపుదలకు వి సి పారిఖ్ ఛారిటబుల్ ట్రస్ట్ (హైదరాబాదులోని పారిఖ్ టెక్స్ టైల్స్ ప్రై లి. వారి ఛారిటబుల్ ట్రస్ట్) నుంచి మద్దతునిచ్చింది. అందించిన మద్దతుకు గుర్తింపుగా కేంద్రానికి 'వి సి పారిఖ్ ఐ సెంటర్' అని పేరు పెట్టడం జరిగింది. అభివృద్ధి చేసిన సౌకర్యాన్ని 2023 మార్చి 11వ తేదీ పారిఖ్ టెక్స్ టైల్స్ ప్రై లి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ప్రేమల్ పారిఖ్, పారిఖ్ కుటుంబ సభ్యులు మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సీనియర్ యాజమాన్య బృందం ప్రారంభించారు.

(ఎ) శుక్లం, గ్లకోమా మరియు రెటీనాతో సహా పూర్తి శ్రేణి కంటి వ్యాధుల పరీక్ష మరియు నిర్ధారణకు అత్యాధునిక ఆప్థాల్మిక్ పరికరాలు (బి) శుక్లం మరియు గ్లకోమా (దృష్టి హానికి అత్యంత సాధారణ కారణాలు) చికిత్సకు అధునాతన శస్త్రచికిత్సా సౌకర్యం (సి) పునరుద్ధరించలేని దృష్టి హాని మరియు అంధత్వం ఉన్నవారికి దృష్టిమాంద్య మరియు పునరావాస సేవలు (డి) ఆప్టికల్ లాబ్, క్యాంటీన్ మరియు  డాక్టర్లు మరియు ట్రెయినీలకు వసతి సౌకర్యాలవంటి మద్దతు సేవలతో కేంద్ర స్థాయిని పెంచారు. మంచి కంటి ఆరోగ్య పద్ధతులను వృద్ధి చేయడానికి మరియు కంటి సమస్యలను త్వరితంగా నిర్ధారించడానికి పాఠశాల మరియు సామాజిక కంటి పరీక్షా కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

"మదనపల్లి ఐ సెంటర్లో సగటున వారానికి 350 కుపైగా ఔట్ పేషెంట్లు పరీక్షించబడ్డారు, మరియు 40 శస్త్రచికిత్సలు చేయబడ్డాయి. మెరుగుపరచిన సౌకర్యాలతో కేంద్రం ఇప్పుడు వార్షికంగా 20%కుపైగా అధిక రోగులకు సేవచేయగలదు మరియు వెనుకబడిన నేపధ్యాలనుంచి వచ్చినవారికి 50% సేవలను ఉచితంగా అందించగలదు. అధునాతన నాణ్యతా కంటి సంరక్షణా సేవలను వారి ముంగిటికి తీసుకురావడంద్వారా ఇది అన్నమయ్య జిల్లాలోని మరియు చుట్టుపక్కల జనాభాకు ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. వి సి పారిఖ్ ఛారిటబుల్ ట్రస్టుకు వారి ఉదార మద్దతుకు మా హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేసుకుంటున్నాము," అన్నారు **డా ప్రశాంత్ గర్గ్, ఎగ్జిక్యూటివ్ ఛైర్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.** క్లిష్టమైన కంటి సమస్యలున్నవారిని విజయవాడలోని అధునాతన తృతీయశ్రేణి కేంద్రానికి రెఫర్ చేస్తారు.

"వెనుకబడిన గ్రామీణ సమాజాలను సాధికారం చేయడానికి వి సి పారిఖ్ ఛారిటబుల్ ట్రస్ట్ కట్టుబడి ఉన్నది. ఒక మెరుగైన జీవన నాణ్యతకు మరియు ఆర్థిక అభివృద్ధికి మంచి కంటిచూపు ముఖ్యం. అత్యుత్తమ నాణ్యతగల కంటి

సంరక్షణా సేవలను ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంచే ఈ కార్యక్రమంలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థతో భాగస్వామ్యంపట్ల మేము సంతోషంగా ఉన్నాము," అన్నారు **శ్రీ ప్రేమల్ పారిఖ్, మేనేజింగ్ డైరెక్టర్, పారిఖ్ టెక్స్ టైల్స్ ప్రై. లి.**

వి సి పారిఖ్ ఐ సెంటర్ అని ఇప్పుడు పేరు పెట్టబడిన మదనపల్లి గ్రామీణ ద్వితీయ శ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రం 4.75 ఎకరాల విస్తీర్ణంలో 17,300 చదరపు అడుగుల విశాల భవనంలో ఉన్నది. ఇది తన సేవలను 2007లో ప్రారంభించింది. ఇప్పటివరకూ ఈ కేంద్రంలో 102,857 కుపైగా ఔట్ పేషంట్లను పరీక్ష చేసారు మరియు 10,123 కుపైగా శస్త్రచికిత్సలు చేసారు. అదనంగా, అన్నమయ్య జిల్లాలో విస్తరించి ఉన్న ఎనిమిది దృష్టి కేంద్రాలు (ప్రాథమిక కంటి సంరక్షణా కేంద్రాలు) ఈ కేంద్రానికి అనుబంధంగా ఉన్నాయి. వీటిలో ప్రజలు ఉచితంగా ప్రాథమిక కంటి సంరక్షణా సేవలను పొందుతున్నారు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 270+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.

**వి సి పారిఖ్ ఛారిటబుల్ ట్రస్ట్:** 1993లో కీర్తిశేషులు చంద్రకాంత్ మణిలాల్ పారిఖ్ తన భార్య, ప్రఖ్యాత లోకోపకారి అయిన కీర్తిశేషులు శ్రీమతి వసుమతి చంద్రకాంత్ పారిఖ్ కు నివాళిగా వి సి పారిఖ్ ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపించారు. సమాజానికి సాధ్యమయినన్ని విధాలుగా తిరిగి ఇవ్వడానికి తమ జీవితాలను అంకితం చేయడానికి పారిఖ్ కుటుంబ నిరాడంబర నేపధ్యం వారికి నిరోధకం కాలేదు. శ్రీ సి ఎం పారిఖ్ మరియు ఆయన కుమారులు, కీర్తిశేషులు శ్రీ కేతన్ చంద్రకాంత్ పారిఖ్ మరియు శ్రీ ప్రేమల్ చంద్రకాంత్ పారిఖ్, శ్రీమతి వి సి పారిఖ్ దార్శనికతను పంచుకున్నారు మరియు విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆహారం, మరియు విరాళాల రంగాలలో నిరుపేదలను ఆదుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేసారు.